ప్రజాశక్తి

బుధవారం 15 ఫిబ్రవరి 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు

- ◆నిర్వహణపై వరుస సమావేశాలు
- ◆నోడల్ అధికారుల నియామకం
- ◆ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఓటర్లు 2,87, 257
- ◆సంపూర్ణంగా లెక్క తేలేసరికి దాదాపు 3 లక్షలకు చేరే అవకాశం



స్వర్ణభారతి స్టేడియంలో ఏర్పాట్లపై సూచనలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి (ఎంఎల్‌సి) ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ఇప్పటికే నిర్వహణపై అధికారులు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 16 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. 23తో నామినేషన్లకు గడువు పూర్తికానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించడానికి ఈ నెల 27 ఆఖరు తేదీగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. మార్చి 13న ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఎన్నికల ప్రక్రియ, కోడ్ అమలుపై దృష్టిసారించారు. ఈ నెల 12వ తేదీ వరకూ ఈ ఎన్నికల్లో ఓటు వేసే అర్హత ఉన్న వారికి నమోదు చేసుకునే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలువురు ఓటర్లుగా నమోదయ్యారు. ఆన్‌లైన్‌లో పెరిగిన దరఖాస్తులతో ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం నాటికి 2.87 లక్షల పైచిలుకు ఓటర్లు నమోదయ్యారు. ఇంకా లెక్కలన్నీ తేలేసరికి 3 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టరేట్ ఎన్నికల సెల్ విభాగ అధికారులు తెలియజేస్తున్నారు.

ఓటర్ల నమోదు వివరాలు

జిల్లా	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జెండర్	మొత్తం
శ్రీకాకుళం	36,361	15,830	5	52,196
విజయనగరం	38,556	19817	9	58,382
పార్వతీపురం మన్యం	12,399	5959	2	18,360
అల్లూరి జిల్లా	7,894	3674	3	11,571
విశాఖపట్నం	58,105	47,117	13	105235
అనకాపల్లి	27,576	19,392	6	41,514
మొత్తం	**1,80,891**	**106329**	**38**	**2,87,258**

అన్ని ఏర్పాట్లూ చేయాలి : కలెక్టర్ మల్లికార్జున

శాసన మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ చేయాలని విశాఖ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మంగళవారం అధికారులను ఆదేశించారు. మార్చి 13న ఎంఎల్‌సి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికల విధులకు వివిధ రకాల పనులను, విభాగాలను పర్యవేక్షించేందుకు

మిగతా 2లో..

టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం ఆర్‌కె.బీచ్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన టూరిస్ట్ పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం వర్చువల్‌గా ప్రాంభించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ టూరిస్ట్ పోలీస్ స్టేషన్ యొక్క శిలాఫలకాన్ని ఆవిష్కరించి సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్.శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి సంవత్సరమూ సుమారు కోటీ పది లక్షలకుపైగా పర్యాటకులు ఈ బీచ్‌ను సందర్శిస్తారని, పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ టూరిస్ట్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యాటకులకు ఈ టూరిస్ట్ పోలీసుస్టేషన్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, ఇక్కడ ఎలాంటి సహాయమైనా పొందవచ్చని వివరించారు. పర్యాటకులు ఈ టూరిస్ట్ పోలీస్ స్టేషన్ సేవలు పొందుటకు 9490617924 /9493336633 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారస్ కంపెనీ సిఎస్‌ఆర్ నిధులు రూ.27,86,288తో 2 (సాగర్) సాండ్ పెట్రోలింగ్ వాహనాలను, 10 పోలీస్ పెట్రోల్ ద్విచక్ర వాహనాలను నగర పోలీస్ విభాగానికి అందించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌కె.బీచ్‌లో ప్రారంభిస్తున్న కమిషనర్ శ్రీకాంత్



పెట్రోలింగ్ వాహనాలతో పోలీసులు

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్‌కు ఏర్పాట్లు

▶ వార్త 8లో..

స్టీల్‌ప్లాంట్ మిగులు భూములు పంపిణీ చేయాలి

▶ వార్త 8లో..

వివేకా హత్య వెనుక కుట్ర : పల్లా శ్రీనివాసరావు

▶ వార్త 3లో..



కశింకోటలో ప్రచారం నిర్వహిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ

పలుచోట్ల రమాప్రభ ప్రచారం

ప్రజాశక్తి - అనకాపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని తుమ్మపాల, కొత్తూరు, నరసింగరావుపేట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే వెనుకబాటుకు గురైన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైల్వే జోన్ ఇవ్వాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఒపిఎస్ సాధన కోసం, కాంట్రాక్టు, అవుట్

మిగతా 2లో..

సమస్యలపై విఆర్ఎల ధర్నాలు

విఆర్ఎలను ఫేస్ యాప్ అటెండెన్స్ బయోమెట్రిక్ నుంచి మినహాయించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టరేట్ల వద్ద మంగళవారం ధర్నాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో విఆర్ఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకటరావు, కన్వీనర్ సత్యం మాట్లాడారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రికవరీ చేసిన డిఎ తిరిగి చెల్లించాలన్నారు. పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

అనకాపల్లి : సమస్యలపై విఆర్ఎలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడం వల్ల విఆర్ఎలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాలకు దూరంగా వీరు విధులు నిర్వహించడం వల్ల, ఎక్కువ మంది చదువుకోకపోవడం వల్ల ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోలేరన్నారు. పే స్కేల్ అమలు చేయాలని, రికవరీ చేసిన డిఎను తిరిగి చెల్లించాలని, అర్హత ఉన్న విఆర్ఎలకు ఉద్యోగోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. నామినీగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్

మిగతా 2లో..

ఫేస్ యాప్ హాజరు నుంచి మినహాయించాలని డిమాండ్



అనకాపల్లి జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందిస్తున్న విఆర్ఎలు

మొదటి పేజీ తరువాయి..

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు

నోడల్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఒ, ఎపిఒలకు శిక్షణ తరగతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

నోడల్ అధికారుల నియామకం

ఎన్నికల నియమావళిని ఎన్‌డిసి సింహాచలం, కెవి.రామలక్ష్మి చూడాలన్నారు. హెల్ప్ లైన్, కంప్లైంట్స్, ఎస్ఎమ్ఎస్ మోనిటరింగ్‌ను పాషా చూడాలని ఆదేశించారు. ఎన్నికల మెటీరియల్‌కు సంబంధించి అందరి నోడల్ అధికారులతో వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి జె.మాధవి కో - ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు రిపోర్టులు, మీడియా సెల్‌కు సమాచారం పంపేందుకు ఎస్‌డిసి వెంకటేశ్వర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రిని ముందుగానే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ, ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లను ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ నిర్వహిస్తారని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులుగా ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, ఎస్‌డిసి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఆనందకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. మీడియా కమ్యూనికేషన్ బాధ్యతలను సమాచార శాఖ జెడి వి.మణిరామ్ చూస్తారన్నారు. ఎన్నికల పనులపై ఎవరూ నిర్లక్ష్యం వహించరాదన్నారు. నామినేషన్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

స్వర్ణభారతిలో ఏర్పాట్లు పరిశీలన

మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ స్థానిక స్వర్ణ భారతి స్టేడియాన్ని సందర్శించారు. ఎమ్ఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లు, స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి పంపిణీ కౌంటర్ల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి పొరపాటుకూ తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తహశీల్దార్లు, జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై విఆర్ఎల ధర్నాలు

చేశారు. ధర్నాకు టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రవికుమార్, కె.లోవరాజు, ఉపాధ్యక్షులు నరేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.శాంతి కుమారి, కోశాధికారి ఎన్.సంతోష్, సహాయ కార్యదర్శి డేవిడ్ పాల్గొన్నారు.

పలుచోట్ల రమాప్రభ ప్రచారం

సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పోరాడుతానన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం, మహిళల సమానత్వం కోసం పోరాడుతానన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జె.రమేష్ బాబు, ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, కె.తేలయ్య బాబు, రమణ, తరుణ్ పాల్గొన్నారు.

కశింకోట : మండల కేంద్రంలో పలుచోట్ల రమాప్రభ ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు డిడి.వరలక్ష్మి, ఎ.బాలకృష్ణ, దాకారపు శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు, జి.శ్రీరామ్, రమేష్, తరుణ్, రమణ పాల్గొన్నారు.

హీరో జూమ్ ఎక్స్ టెక్ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రేసాపువానిపాలెంలోని హర్ష మోటార్స్ షోరూమ్‌లో హీరో జూమ్ ఎక్స్ టెక్ నూతన మోటార్ వాహనాన్ని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విశాఖ నగరం వ్యాపార రంగానికి ఎంతో అనుకూలమైనదన్నారు. హీరో మోటోకార్ప్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ రంజీవ్‌జిత్ సింగ్ మాట్లాడుతూ, హీరో జూమ్ అసమానమైన శైలి, పనితీరుతో స్కూటర్ సెగ్మెంట్‌ని పునర్నిర్వచించటానికి తాము కృషి చేస్తామన్నారు. ఈ వాహనం మూడు శ్రేణులలో రూ.68,599 (ఎల్ఎక్స్-షీట్ డ్రమ్), రూ.71,799 (విఎక్స్ -కాస్ట్ డ్రమ్), రూ.76,699 (జెడ్ఎక్స్- కాస్ట్ డ్రమ్)తో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

సంకల్ప్‌లో వార్షిక క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విభిన్న ప్రతిభావంతుల పిల్లల కోసం ప్రత్యేక విద్య, సలహా కేంద్రమైన సంకల్ప్‌లో సోమవారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుర్పునావికా దళ రియర్ అడ్మ సందీప్ ప్రధాన్ హాజరయ్యారు. 'టార్చ్' సంప్రదాయ లైటింగ్‌తో ప్రారంభమైన ఈ క్రీడలలో విద్యార్థులు ఎనర్జిటిక్ డ్రిల్, ఏరోబిక్ డిస్‌ప్లేను ప్రదర్శించారు. వ్యక్తిగత క్రీడలతో పాటు, బడ్డీ రేస్, సహకార బాల్ పాసింగ్ గేమ్, రిలే రేస్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రూప్ కో-ఆర్డినేటర్ సహారా సప్నా ప్రధాన్, సంకల్ప్ చైర్మన్ కమాండర్ ఆర్.బిందురాజ్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

చోరీ కేసులను ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి 3, 11వ తేదీల్లో జరిగిన రెండు దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి క్రైమ్ డిసిపి గంధం నాగన్న, క్రైమ్ ఎడిసిపి డి.గంగాధరం వివరాలు వెల్లడించారు. ఎంవిపి కాలనీ సెక్టార్-2లో తన ఇంట్లోకి వెంకోజిపాలేనికి చెందిన ఎదురుపాకల నరాయనప్పడు దౌర్జన్యంగా ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.2,12,500 విలువైన 9 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించినట్టు ఉప్పలపాటి అప్పలరాజేశ్వరి ఫిర్యాదు చేశారు. ఎంవిపి క్రైమ్ ఎస్ఐ కె.సురేష్ కుమార్ బృందం విచారణ చేపట్టి నారాయనప్పడు (35)ను అరెస్టు చేశారు. అతని నుంచి 8 బంగారు గాజులు, 1 రెండు పేటల గొలుసు, 2 జతల చెవి బుట్టలు, 1 బంగారు నల్లపూసలు గొలుసు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

మరొక కేసులో ఫిబ్రవరి 11వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో కారులో ఉన్న బ్యాగులోని బంగారు మండ గొలుసు దొంగతనం జరిగిందని మద్దిలపాలెం పిఠాపురం కాలనీకి చెందిన కాకరపర్తి మృణాళిని ఫిర్యాదుచేశారు. పోలీసులు విచారణచేసి బాజీ జంక్షన్‌కు చెందిన చెన్నావెంకట్రావు (40) అరెస్టు చేశారు. అతని నుంచి బంగారు మండ గొలుసును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

పోర్టు క్రీడాకారులకు అభినందనలు

విశాఖపట్నం : మేజర్ పోర్టుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పోర్టు మహిళలు, పురుషుల జట్లను పోర్టు చైర్మన్ కె.రామమోహనరావు, డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, సెక్రటరీ వేణుగోపాల్, డిప్యూటీ సిఎఒ శివకుమార్ అభినందించారు. హోల్దియా డాక్ కాంప్లెక్స్‌లో ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకూ నిర్వహించిన ఈ పోటీలలో అన్ని మేజర్ పోర్టుల నుంచి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారని వారు తెలిపారు. ఈ పోటీలలో విశాఖపట్నం పురుషుల జట్టు టీం చాంఫియన్ షిప్ తో పాటు 45 ప్లస్ విభాగంలో గోల్డ్ మెడల్‌ను, 45 ప్లస్ సింగిల్స్ విభాగంలో సిల్వర్ మెడల్‌ను, మహిళల జట్టు డబుల్స్‌లో గోల్డ్ మెడల్‌ను సాధించాయని వివరించారు.

వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-విశాఖపట్నం : కెడిపిఎమ్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మంగళవారం ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న మేధో సంపత్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళికతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

'టౌన్ ప్లానింగ్' డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రాష్ట్ర కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ డైరీని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, జోనల్ అధ్యక్షులు ఐవి రమణమూర్తి, డిసిపిలు సంజీవ్‌కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONORABLE IV ADDL.DISTRICT AND SESSIONS JUDGE, AT VISAKHAPATNAM
O.S.162 / 2022

Between:
Mr. Ghanshyam Sharma ...Plaintiff
And:
1.Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
2.M/s A.G. Constructions representing by Mohammad Yahya Abdul Gani Batatawala.
3.Mrs. Saahista Mohammed Yusuf Batatawala
4.M/s Aakash Educational Services Ltd ...Defendants

Defendant No. 2 :
M/s A.G. Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No.28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **01-03-2023** for your appearance.If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M.** failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 01-03-2023
(By Order of the Court)
Md.Habeebullah, Smt.V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C. Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, VSP -530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL.DISTRICT AND SESSIONS JUDGE, AT VISAKHAPATNAM
I.A.351/ 22 IN O.S.162 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Plaintiff
And:
1.Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
2.M/s A.G. Constructions representing by Mohammad Yahya Abdul Gani Batatawala.
3.Mrs. Saahista Mohammed Yusuf Batatawala
4.M/s Aakash Educational Services Ltd ... Defendants

Respondent No. 2 :
M/s A.G. Constructions, representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No.28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **01-03-2023** for your appearance.If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M.** failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 01-03-2023
(By Order of the Court)
Md.Habeebullah, Smt.V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C. Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, VSP -530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL.DISTRICT AND SESSIONS JUDGE, AT VISAKHAPATNAM
I.A.31/ 2022 IN O.S.30/2022

Between:
Mr. Ghanshyam Sharma ... Plaintiff
And:
1. Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
2. Mrs Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s A.G. Constructions, representing by Mohammad Yahya Abdul Gani Batatawala ... Defendants

Respondent No. 3 :
M/s A.G. Constructions, representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No.28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **06-03-2023** for your appearance.If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M.** failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 06-03-2023
(By Order of the Court)
Md.Habeebullah, Smt.V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C. Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, VSP-530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL.DISTRICT AND SESSIONS JUDGE, AT VISAKHAPATNAM
O.S. 30 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Plaintiff
And:
1. Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
2. Mrs Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s A.G. Constructions, representing by Mohammad Yahya Abdul Gani Batatawala ... Defendants

Defendant No. 3 :
M/s A.G. Constructions, representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No.28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **06-03-2023** for your appearance.If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M.** failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 06-03-2023
(By Order of the Court)
Md.Habeebullah, Smt.V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C. Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, VSP-530002, Mob: 9849296658.

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
I.A.91/2022 in O.S.1190/2018

Between
Smt. Kolli Rama Lakshmi ...Petitioner/Plaintiff
And:
Karri Rajesh Babu (Died) & 2 others ...Respondents/Defendants

Notice to the Respondent 3rd in I.A.91/2022 in O.S.1190/2018 on the file of the I Addl. Senior Civil Judge's Court, Visakhapatnam through Paper Publication

To,
Respondent No.3:
Karri Rama Devi,
D/o. Late Bhaskara Rao, R/at D.No.39-13-8, Madhavadara, Visakhapatnam-530007.

Please take notice that the above I.A. was filed by the petitioner/ plaintiff against you and the same stands posted to **01-03-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **01-03-2023** at **10:30 A.M** in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU,
Advocate
Dandu Bazar, Visakhapatnam-2,
Cell: 9440334813.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S. 243 / 2020

Between:
Peddada Kondababu . . . Plaintiff
And:
Makireddi Manga and Three Others . . . Defendants

Defendant:
Makireddi Devi,
D/o. Late Ramana,
R/o. Cherlopalem Village,
Nathavaram Mandal,
Anakapalli (Visakhapatnam District)

SUIT SUMMON

పై నెంబరు దావా తేది: 27-2-2023న 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున ప్రతివాది అయిన మీరు **తేది: 27-2-2023న ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ముందు వ్యక్తిగతంగా కాని, ప్లీడరుగారి ద్వారా కాని, హాజరై వాది గారు మీ పై దాఖలు చేసిన దావాపై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించ బడుతుందని తెలియజేయడం అయినది.

బై ఆర్డరు
యస్.యస్.యస్.ప్రహ్లాద్
వాది తరపు న్యాయవాది
నర్సీపట్నం,
సెల్ : 9866492594

నర్సీపట్నం,
తే:14-2-2023

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S. 244 / 2020

Between:
Gummuluri Nagamani . . . Plaintiff
And:
Makireddi Manga and Three Others . . . Defendants

Defendant:
Makireddi Devi,
D/o. Late Ramana,
R/o. Cherlopalem Village,
Nathavaram Mandal,
Anakapalli (Visakhapatnam District)

SUIT SUMMON

పై నెంబరు దావా తేది: 27-2-2023న 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున ప్రతివాది అయిన మీరు **తేది: 07-03-2023న ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ముందు వ్యక్తిగతంగా కాని, ప్లీడరుగారి ద్వారా కాని, హాజరై వాది గారు మీ పై దాఖలు చేసిన దావాపై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించ బడుతుందని తెలియజేయడం అయినది.

బై ఆర్డరు
యస్.యస్.యస్.ప్రహ్లాద్
వాది తరపు న్యాయవాది
నర్సీపట్నం,
సెల్ : 9866492594

నర్సీపట్నం,
తే:14-2-2023

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.No: 55/2021 in DRNo: 1436/2006

Between:
M/s Ushabala Chits and Investments Private Limited having its Registered Office at GNT Road, Eluru and Branch at Visakhapatnam Situated at Dwarakanagar, Visakhapatnam represented by its Legal Assistant Marripati Sudharsana Rao S/o Punnaiah . . . Decree Holder
And:
Sri.Nammi Venkata Ramananda Rao and others . . . Judgment Debtors

NOTICE

Seventh Judgment Debtor:
Sri.Sista Suryanarayana Rao
S/o. Late Subrahmanya Sharma,
LIG -555, HB Colony,
Visakhapatnam.

Take notice that the above name Decree Holder has Instituted the above EP against you and others for recovery of Rs.3,79,186/- (Rupees Three Lakhs Seventy Nine Thousand, One Hundred and Eighty Six Only) with subsequent interest under order 21 rule 22 of Civil Procedure Code seeking an order of show cause notice to you. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above EP on **24-02-2023 at 10.30 A.M**. In default of your appearance on that day the EP will heard and determined in your absence basing on the material available in the court.

U.S.V. PRASAD
P.SUKUMAR RAO,
Advocates, Dondaparthi Bazaar Road, Visakhapatnam.

వివేకా హత్య వెనుక కుట్ర : పల్లా

ప్రజాశక్తి-కలెక్టరేట్ : వైఎస్.వివేకానందరెడ్డి హత్య వెనుక కుట్ర ఉందని, వాటిలోని వాస్తవాలను ప్రజలకు తెలియజేసే పుస్తకాన్ని విడుదల చేస్తున్నామని టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జగనాసుర పుస్తకాన్ని మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి సలహాదారుగా ఉన్న ప్రశాంత్‌కిషోర్‌ను కూడా ఈ హత్య కేసులో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి గెలవడానికి హత్య రాజకీయాలను ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జగన్

శాసనమండలి ఎన్నిక కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టూరిస్ట్ పోలీసుస్టేషన్‌ను ప్రారంభించి నిబంధనలు ఉల్లంఘించారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషనర్, అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నాయకులు లొడగల కృష్ణ, పుచ్చ విజయ్‌కుమార్, ఆరేటి మహేష్, ఎం.ప్రణవ్‌గోపాల్, తమ్మిన విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సినిమా షూటింగ్ సందడి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలంలో రామ్‌చరణ్ సినిమా షూటింగ్ సాగుతోంది. మంగళవారం సింహగిరిపై గాలిగోపురం ఎదురుగా అత్యంత ఖరీదైన సెట్‌వేసి పాట చిత్రీకరణ చేశారు. ఈ సెట్టింగ్‌పై దేవస్థానం ఇఒ వి త్రినాధరావు సినీ నిర్మాత దర్శకులతో చర్చించారు. కాగా కొండ దిగువ వరాహ పుష్కరిణిలో అమ్మవారి జాతర పాట చిత్రీకరణ కూడా భారీ సెట్టింగుల మధ్య మధ్యాహ్నం నుంచి నిర్వహించారు. ఒకరోజు రెండు షూటింగ్‌లతో అటుగా వెళ్లే వాహనచోదకులు నానా ఇబ్బందులు పడ్డారు. గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆంక్షలపై అసహనం వ్యక్తం చేశారు.

తడిపొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : తడి,పొడి, ప్రమాదకర చెత్త సేకరణ, విభజనపై స్థానిక బీచ్‌రోడ్డు, మెయిన్ రోడ్డు, బోయి వీధి, ఎగువ పేట ప్రాంతాల్లో మంగళవారం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యుసిడి, ఎపిడి రాము, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి మహాలక్ష్మి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

పేరుకుపోయిన చెత్తతో అవస్థలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు శంకువానిపాలెంలో మూడు రోజులుగా చెత్త తరలించడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డుపైనే చెత్త పేరుకుపోయి, తీవ్ర దుర్వాసనతో అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జివిఎంసి అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు

గీతం వర్సిటీని టిసిఎస్ బృందం సందర్శన



విద్యార్థులతో టిసిఎస్ ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మానవ వనరుల నియామకపు నిపుణుల బృందం మంగళవారం సందర్శించింది. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డైరక్టర్ వంశీకృష్ణ కిరణ్ తదితరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్స్‌లర్ మాట్లాడుతూ గీతం, టిసిఎస్‌ల మధ్య సంబంధాలను మెరుగైన రీతిలో కొనసాగిస్తా మన్నారు. టిసిఎస్ టాలెంట్ డెవలప్‌మెంట్ అధిపతి జెవిఆర్ఎస్ ప్రసాద్, ఆంధ్ర,తెలంగాణ ప్రాంతీయ నియామక అధిపతి ఫర్హీన్ అహ్మద్, హెచ్ఆర్ మేనేజర్ కె.రమాకాంత్, పాతిమా తదితరులు గీతం తృతీయ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడారు. టిసిఎస్ సంస్థలో ఉద్యోగుల ఎంపిక విధానం, సంస్థ లక్ష్యాలు, యువతకు సంస్థలో కల్పిస్తున్న సదుపాయాలు, అంతర్గత శిక్షణ కార్యక్రమాలు గురించి వివరించారు. విద్యార్థులు తాము చదివే కోర్సులపై లోతైన అవగాహన కలిగి, స్వయంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ



తగరపువలసలో కేన్సర్ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో మంగళవారం కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొగాకు వాడొద్దు, కేన్సర్ బారిన పడొద్దు, అంటూ పలు నినాదాలతో కూడిన ప్లకార్డులను ర్యాలీలో ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని జివిఎంసి కమిషనర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జి-20 సమ్మిట్ పేరుతో జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు టెండర్లు జారీ చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మంగళవారం జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఈ నెల 9న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడంతో అప్పటి నుంచి ఎన్నికల నియమావళి అమల్లో ఉందని తెలిపారు. ఈ నియమావళిని ఉల్లంఘిస్తూ జివిఎంసి టెండర్లు జారీ చేయడమే కాకుండా, షార్ట్ లిస్ట్ చేసి, వాటిని ఖరారు చేసి, నామినేటే చేయబడిన కాంట్రాక్టర్లకు పనులను కేటాయించారని పేర్కొన్నారు.

అధికారికంగా టెండర్ల ప్రక్రియ ముగియకుండానే కొన్ని పనులు ఇప్పటికే ప్రారంభించారని ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ పరిశీలించి రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ ద్వారా చర్యలు తీసుకొని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీన, భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

సింహాద్రి అప్పన్న హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం దేవస్థానం ఇన్‌ఛార్జి ఇఒ వి.త్రినాధరావు పర్యవేక్షణలో లెక్కించారు. 41 రోజుల ఆదాయాన్ని లెక్కించగా, రూ1,95,38,612 నగదు, 133.500 గ్రాముల బంగారం, 12.060 కేజీల వెండి, వివిధం వెండి వివిధ దేశాల కరెన్సీ నోట్లు వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి




మృతుడు గురుమూర్తి సాహు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఈ నెల 5న జూపార్కు వద్ద స్కూటీ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒడిశాకు చెందిన గురుమూర్తి సాహూ అనే వ్యక్తి కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం మృత్యువాత పడ్డాడు.. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడిని స్థానికుల సమాచారం మేరకు ఆరిలోవ పోలీసులు కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని వద్ద లభించిన సమాచారం ఆధారంగా ఒడిశాకు చెందిన గురుమూర్తి సాహూగా గుర్తించినప్పటికీ, పూర్తి వివరాలు, చిరునామా తెలియకపోవడంతో కెజిహెచ్ మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచారు. వివరాలు తెలిస్తే 8106322658, 7075477887 ఫోన్‌నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అనిల్ కుమార్ కోరారు.

దేవస్థానం సిబ్బందిపై ఫిర్యాదు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాచలంలో పాత ఇంటి గచ్చును మరమ్మతులు చేయించుకుంటున్న సరస్వతి అనే మహిళ ఇంట్లోకి గోడ దూకి చొరబడి, అలమరా గోడలపై అమర్చిన పలకలను దౌర్జన్యంగా తొలగించిన దేవస్థానం సిబ్బందిపై గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. గతంలోనూ ఇదేమాదిరిగా ఇంటిముందు వేస్తున్న గచ్చును కూడా దౌర్జన్యంగా తొలగించిన ఘటనపై అప్పట్లోనూ ఫిర్యాదు చేశారు. దేవస్థానం భూముల పరిరక్షణ పేరిట సిబ్బంది ఆగడాలకు అంతూపొంతూ లేకుండా పోతోందని స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. సోషల్‌మీడియా వేదికగా దీనిపై పోరాటాలు చేయాలని మెసేజ్‌లు ప్రచారం సాగుతోంది.

రాంచరణ్‌ను కలిసిన సందీప్



రాంచరణతో సందీప్

ప్రజాశక్తి -మధురవాడ : నగరంలో సినిమా షూటింగ్‌కు వచ్చిన మెగా హీరో రాంచరణ్‌ను భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, ఇతర అంశాలపై రాంచరణ్ అడిగి తెలుసుకున్నారని సందీప్ తెలిపారు.

జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి -గోపాలపట్నం : 88వ వార్డు రామాలయం వద్ద. జనసేన పార్టీ సభ్యత్వ నమోదును పార్టీ వార్డు అధ్యక్షులు ఒబ్బిన జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత సభ్యత్వాల రెన్యూవల్‌తోపాటు కొత్త సభ్యత్వాల నమోదును చేపట్టారు.ఎక్కువ మంది కార్యకర్తలు, నేతలు క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సాహించాలని, పార్టీపరంగా కల్పిస్తున్న ప్రయోజనాలను వివరించాలన్నారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను మంగళవారం విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు దంపతులు, సినీ నిర్మాత దిల్ రాజ్‌తో పాటు మెగాహీరో రాంచరణ్ చిత్ర షూటింగ్‌కు వచ్చిన పలువురు సినీ నటులు, టెక్నీషియన్స్ దర్శించు కున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



కూల్చేసిన పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న రాజుబాబు,టిడిపి నేతలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జిఇఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ, పాత పరదేశిపాలెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూల్చేసిన వారిని గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం నాలుగో వార్డు టిడిపి అధ్యక్షులు పాసి నరసింగరావు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసిపి పాలనలో ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గజ్జి రాజు, పాసి త్రినాధ్ కుమార్, డి సిద్ధార్థవర్మ, తొత్తడి సూర్య పాల్గొన్నారు

దిశ యాప్‌పై లఘు చిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి -గాజువాక : మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దిశ యాప్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో న్యూపోర్టు పోలీసుల ఆధ్వర్యంలో పెదగంట్యాడ పరిసర ప్రాంతాల్లో లఘుచిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. దిశయాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసర, ఆపద సమయాల్లో దాన్ని ఉపయోగించుకుని పోలీసుల రక్షణ ఎలా పొందాలో చిత్రం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు న్యూపోర్టు ఎస్ఐ మన్మధరావు తెలిపారు. దిశా యాప్‌పై అవగాహన పొంది, వినియోగించు కోవాలని సూచించారు. ఈ చిత్రాన్ని చిత్రీకరించిన సీనియర్ రిపోర్టర్ రామచంద్రరావును 76వ వార్డు హౌసింగ్ బోర్డ్‌కాలనీ శ్రీ గణేష్‌దుర్గ యూత్ యువకులు అభినందించారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం



సైక్లింగ్ ప్రారంభిస్తున్న డాక్టర్ రామకృష్ణ

ప్రజాశక్తి -గాజువాక : పొగాకు, మద్యంతో మనిషి కేన్సర్ బారిన పడే అవకాశం ఉందని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం సైక్లింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యోగా, సైక్లింగ్‌తో ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రతినెలా మొదటి, మూడవ శనివారం దీనికి సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందిస్తామని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గడపగడపకూ సమస్యలపై వినతి



సిఎం జగన్‌తో కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమం లో వచ్చిన వినతులు, అర్జీలపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో సిఎం జగన్ సమీక్షా సమావేశంలో పాల్గొని, అనంతరం ముఖ్యమంత్రిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అభివృద్ధికి సహకరిస్తానని భరోసా ఇచ్చినట్లు కెకె.రాజు వెల్లడించారు.

అభ్యసనాభివృద్ధితో మెరుగైన విద్య

ప్రజాశక్తి-ఆనందపురం: మెరుగైన విద్యకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం దోహదపడుతుందని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎస్ఆర్. శర్మ అన్నారు. మంగళవారం బోని, శిర్లపాలెం, గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర పర్యవేక్షణ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా.శర్మ మాట్లాడుతూ 6,7,8 తరగతుల విద్యార్థులలో అభ్యసనా అభివద్ధికి గతేడాది నవంబర్ 28న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ఉపాధ్యాయుల బోధన, టీచింగ్ పిరియడ్, ప్రాక్టీస్ పీరియడ్, మోడల్ క్లాసుల తర్వాత విద్యార్థులను చదివించడం ద్వారావారిలో అభ్యసనా సామర్థ్యాలను పెంచడమే దీని ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, విజయనగరం డైట్ ప్రిన్సిపల్ ఎం.తిరుమలనాయుడు స్టేట్ రిసోర్స్ గ్రూప్ నెంబర్ రాంబాబు, బి.అప్పలరాజు, ఎం. శారద, ఆర్.సన్యాసిరావు పాల్గొన్నారు



బోధనను పరిశీలిస్తున్న పర్యవేక్షక బృందం

పద్మనాభం: మండలంలోని మద్ది, పద్మనాభం, .రెడ్డిపల్లి, పొట్నూరు పాఠశాలలను రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. 6, 7,,8 తరగతులకు బోధన విధానం, అభ్యసనాస్థాయిపై పరిశీలించారు.

వైద్య విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ



వైద్యవిద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యనిపుణులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో దంత వైద్య విద్యార్థులకు మంగళవారం నైపుణ్య శిక్షణ శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ మాక్సిల్లో ఫేషియల్ సర్జర్స్ డే సందర్భంగా ముఖ, దవడ, నోరు శస్త్ర చికిత్స విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అధునాతన పద్ధతుల్లో దవడ శస్త్ర చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్, ముఖ, దవడ, నోరు శస్త్ర చికిత్స విభాగ అధిపతి డాక్టర్ ఫణి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అధునాతన పద్ధతుల్లో శస్త్ర చికిత్స, దవడ జాయింట్ మార్పిడి, సర్జరీపై కూడా వర్క్ షాప్ జరిగింది.ఈ సందర్భంగా చెన్నై మీనాక్షి యూనివర్సిటీ ఉపకులపతి నీలకందన్‌కు, అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ట్రస్ట్ సిపిడి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణా రెడ్డి అందజేశారు. రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి అత్యవసర శస్త్రచికిత్స విభాగం అధిపతి డాక్టర్ రాకేష్ అవగాహన కల్పించారు.

రబీ సాగుపై క్షేత్రస్థాయిలో పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : రబీ సీజన్లో సాదారణ, ఉద్యాన పంటల సాగుపై వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్, పర్యవేక్షణాధికారి జి లక్ష్మణకుమార్ మంగళ వారం సింగనబంద గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన చేసి పరిశీలించారు. రబీలో వేస్తున్న పంట రకాలు, సాగునీటి సదుపాయం వంటి వివరాలతో పాటు ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకున్నదీ, లేనిదీ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి మండలంలో రబీ సీజన్లో 870 ఎకరాలలో సాదారణ, 130 ఎకరాలలో ఉద్యానవన పంటల నమోదు జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివకోమలి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్, హెచ్ఒఎం, ఎఒ పిశ్రీకాంత్, సింగనబంద ఆర్‌బికె సిబ్బంది ఎల్ హరీష్ పాల్గొన్నారు



రైతులతో మాట్లాడుతున్న డిడిఎ లక్ష్మణకుమార్

శ్రీ చైతన్యలో ఉత్సాహంగా ప్రీప్రైమరీ స్పోర్ట్స్ మీట్



సర్టిఫికెట్లతో విజేతలు

ప్రజాశక్తి - పిఎం.పాలెం : మధురవాడ బక్కన్నపాలెం రోడ్‌లోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇన్‌ఛార్జి అహ్మద్ అలీ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చైతన్య విద్యాసంస్థలు దోహదపడతాయన్నారు.

విద్యార్థులకు రన్నింగ్, సాకరేస్, బాల్ ఆన్ ది గ్లాస్, హోలా హూప్ రిలే వంటి ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు చైతన్య పాఠశాలల ఉత్తరాంధ్ర ఎజిఎం సురేష్ అభినందించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి దీప్తి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎనఎడి చైతన్య టెక్నో స్కూల్‌లో...

కరాస : ఎన్ఎడి శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లోనిర్వహించిన ప్రైమరీ విద్యార్థుల స్పోర్ట్స్ మీట్‌ను ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ సిఐ బిఎండి ప్రసాదరావు జ్యోతిప్రజ్వళనతో ప్రారంభించారు. అనంతరం వివిధ ఆటలలో విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో విశాఖ రీజినల్ ఇన్‌ఛార్జి వై ఆసిబాబు, జె.మహేష్ ,ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి శ్రీవాణి, ప్రైమరీ ఇన్‌ఛార్జి బి సోనియా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



విజేతలకు బహుమతులిస్తున్న సిఐ ప్రసాదరావు

వైసిపికి ఓటమి భయం

ప్రజాశక్తి-పిఎం పాలెం : లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణతో అజేయంగా సాగుతుండడంతో వైసిపి నేతల్లో గుబులు పుట్టి, అపుడే ఓటమి భయం పట్టుకుందని తెలుగు యువత పార్లమెంటరీ కార్యదర్శి గరే గురునాథ్ అన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రకటించిన నాటినుంచే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర నిర్విఘ్నంగా సాగాలని ఆరోవార్డు మూడో బస్‌స్టాప్ వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, నాగోతీ నానాజీ, బాబ్జీ, కెవిఆర్ క్యాటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ విజేతకు అభినందన



పవన్ సతీష్‌ను అభినందిస్తున్న ఆసుపత్రి ప్రతినిధులు

ప్రజాశక్తి -తగరపువలస : ఛాంపియన్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ - 2023 కిక్ బాక్సింగ్ పోటీల్లో స్థానిక సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రి రేడియాలజీ విభాగంలో ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం పవవ సతీష్ విజేతగా నిలిచాడు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు డార్జిలింగ్ గోర్కీ స్టేడియంలో వాకో, కెఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న 46-49 కిలోల విభాగంలో సత్తా చాటిన పవన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. విజేత వపన్‌కు పశ్చిమ బెంగాల్ యువజన సర్వీసులు, క్రీడల శాఖా మంత్రి అరూప బిశ్వాస్ ట్రోఫీ, పతకం అందించారు. విజేత పవన్‌ను ఆసుపత్రి యాజమాన్యం ప్రధాన కార్యదర్శి డి.జయభరత్ రెడ్డి, సిఇఒ నిరంజన్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాధామాధవ్ త్రిపాఠి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, వైద్యులు, రేడియాలజీ విభాగం ఉద్యోగులు మంగళవారం ఆసుపత్రిలో అభినందించారు

18న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-పద్మనాభం: .మహాశివరాత్రి సందర్భంగా పద్మనాభం మండల వైసిపి అధ్వర్యంలో పద్మనాభంలోని గోస్తనీ విధ్యాపీఠ్ ప్రాంగణంలో ఈనెల 18న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కె రాంబాబు తెలిపారు. పోటీల్లో విజేతకు రూ.ఐదు వేలు, రన్నరప్‌కు రూ.3వేలు, మూడోస్థానంలో నిలిచిన వారికి రూ.రెండు వేలు నగదు బహుమతులను ఇస్తామని, ఆసక్తి ఉన్నవారు సతీష్. సెల్‌నెంబర్లు 97030 45204, 99857 30002కు సంప్రదించాలని సూచించారు. ఎంపిపి .కె రాంబాబు జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, మండలపార్టీ అద్యక్షులు కోరాడ లక్షణరావు ఆద్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఘనంగా విద్యాగణపతి ఆలయ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న వంశీరెడ్డి, కుటుంబసభ్యులు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 65వ వార్డు బిసి రోడ్డు, దయాల్‌నగర్ బజాజ్ షోరూం ఎదురుగా ఉన్న విద్యాగణపతి ఆలయ 11వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. 74వ వార్డు కార్పొరేటర్, వైసిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొన్నారు. 2012లో లెజెండ్ స్కూల్ స్థాపనలో గణపతి విగ్రహం బయటపడడంతో, స్కూల్ ఆవరణలోనే ప్రతిష్టించి, విద్యాగణపతిగా నిత్యపూజలు, ఏటా వార్షికోత్స వాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైసిపి తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తిప్పల ఎమిలి జ్వాల, ముఖ్యనేతలు ఎన్‌వై నాయుడు, దుర్గారావు, నాయుడు, గోరుసు రామలక్ష్మి, ఒమ్మి ఈశ్వరి, దల్లి పైడికొండ.అనపర్తి త్రినాథ్, గంధం సాయి, ఆటో శివ, కోరాడ రామకృష్ణ, ఆళ్ల రామకృష్ణ, మండల గోవింద, సీతారాం, నర్సీపట్నం నాయుడు, కోట నాయుడు, మాస్టర్ రవి, మెటీరియల్ గోవింద, తదితరులు పాల్గొన్నారు..

ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం) ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి డిఆర్‌ఒ శ్రీనివాసమూర్తి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి రాష్ట్రంలో ఏదైనా ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదై ఉండాలన్నారు. నామినేషన్ వేసేందుకు జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రూ.5 వేలు దరవతు చెల్లించాలన్నారు. నామినేషన్ వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నామినేషను ధాఖలు చేయటం కోసం వచ్చినప్పుడు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వంద మీటర్లకు వచ్చిన తరువాత మూడు వాహనాలు, అభ్యర్థితో కలిపి ఐదుగురు వ్యక్తులు మాత్రమే రావాలన్నారు. నామినేషన్ వేసిన వెంటనే ప్రతిజ్ఞ చేసి రిటర్నింగ్ అధికారి సమక్షంలో సంతకం చేయాలన్నారు. ఒక అభ్యర్థి అత్యధికంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చునన్నారు. కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు పక్కి దివాకర్ (వైసిపి), డాక్టర్ బి.గంగారావు (సిపిఎం), లక్ష్మీనారాయణ (బిజెపి), సుధాకర్ (కాంగ్రెస్), చంద్రశేఖర్ (సిపిఐ), రమేష్ (బిఎస్‌పి), ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పాల్ కిరణ్ పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం అఖిలపక్షాలతో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఒ వెంకటరమణ సమావేశమయ్యారు. ఎన్నికల నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలూ విధిగా పాటించాలన్నారు. జిల్లాలో 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి డివిజన్‌లో 24, నర్సీపట్నం డివిజన్‌లో 20 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సమావేశంలో సిపిఎం తరుపున ఆర్.శంకరరావు, రాజు, బిజెపి తరుపున చదరం నాగేశ్వరరావు, బిఎస్‌పి నుంచి జి.చిన్నారావు, ఎస్‌వి.రావు పాల్గొన్నారు.




విశాఖపట్నం, అనకాపల్లి కలెక్టరేట్లలో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు



జ్ఞానేంద్రను అభినందిస్తున్న ఎంఇఒ అప్పలరాజు తదితరులు

'స్వే' దక్షిణాసియా ఛాంపియన్ షిప్‌లో జ్ఞానేంద్ర ప్రతిభ

ప్రజాశక్తి- సబ్బవరం నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌లో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన 7వ 'స్వే' దక్షిణాసియా ఛాంపియన్ షిప్ -2023 అండర్-11 పోటీల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థిఉరిగిటి జ్ఞానేంద్ర పాల్గొని సిల్వర్ పతకాన్ని సాధించాడు. మంగళవారం సదరు విద్యార్థి జ్ఞానేంద్రను ఎంఇఒ ఎస్.అప్పలరాజు, పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.చిన్నమ్మాయి, పిడి రెహమాన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ స్వే (స్పిరిటెడ్ క్విక్ అగ్రిబుల్ యాండ్) అనేది కాశ్మీరీ సాంప్రదాయ క్రీడ (యుద్ధ కళ) అని తెలిపారు. స్వే మార్షల్ ఆర్ట్స్ శారీరక వ్యాయామం, మానసిక వికాసం, స్వీయ రక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు.



డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ మండల కేంద్రంలో ఇఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు బి.సింహాచలం, ఎస్.సీతారాం మంగళవారం డిఆర్‌ఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఎన్టిపిసి, ఫార్మాసిటీ, చిన్న పరిశ్రమల్లో 40 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వీరికి వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రి వెంటనే ప్రారంభించాలని కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు పత్రికల్లో వచ్చిందని, ఈఎస్ఐ ఏర్పాటుకు జరిగిన అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన అధికారుల నుండి నాలుగు సంవత్సరాల నుండి అద్దెను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి నేతలు ఈఎస్ఐ డైరెక్టర్లు ఇలాంటి అగ్రిమెంట్స్ ఎలా సంతకాలు చేశారని ప్రశ్నించారు. విశాఖపట్నంలో 500 పడకల ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రికి కుదించిన బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలన్నారు. వెంటనే పరవాడలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య సిబ్బందిని, మందుల్ని ఏర్పాటు చేసి ఈఎస్ఐ ఆసుపత్రి నిర్వహణకు చర్యలు చేపట్టాలని కోరారు.

నేడు, రేపు జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - పరవాడ మండలంలోని జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో బుధ, గురువారాల్లో జేసాప్ అనుబంధ సంస్థ పరవాడ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ, రాంకీ ఫౌండేషన్ సంయుక్త సౌజన్యంతో రొంగలి కారు నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన లోగోను మంగళవారం రాంకీ ఫౌండేషన్ కార్యాలయంలో విశాఖ ఫార్మా సిటీ లైనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహుమతులను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు. విశాఖ జిల్లా నుండి వెబ్ వారియర్స్, వెబ్ టైగర్స్, పెందుర్తి జేశాప్, గాజువాక జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్, గాజువాక జేశాప్, అనకాపల్లి జిల్లా నుండి పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అనకాపల్లి జర్నలిస్ట్ క్రికెట్ టీం మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులతో పాటు, పోటీలు జరుగు సమయంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.



ట్రోఫీలు, టీ షర్ట్‌లను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-సబ్బవరం : రైతులు ప్రతి పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని అగ్రికల్చర్ కమిషనరేట్ డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుల్లేపల్లి రెవిన్యూ పరిధి మల్లునాయుడుపాలెం గ్రామంలో పంటలను ఆయన పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ-పంట నమోదు చేశారో లేదో తనిఖీలు నిర్వహించారు. ఈ-పంట నమోదు చేసిన జాబితా ప్రకారం రైతులను పిలిచి పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ-పంట నమోదు వలన రైతులకు అన్ని వ్యవసాయ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఓ బి.మోహనరావు, ఏడిఏ వసంత కుమారి, అనకాపల్లి ఏడిఏ రామారావు, స్థానిక వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, బోను గంగు నాయుడు, ఎంపిటీసీ జి. కనకరాజు, ఏతవో బాలరాజు, వెంకట రమణ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను ప్రోత్సహించేందుకు 'ఇన్‌స్పైర్ అనకాపల్లి'

ప్రజాశక్తి-అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు ఇన్‌స్పైర్ అనకాపల్లి ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రవి పటాన్ శెట్టి తెలిపారు. జిల్లా యంత్రాంగం ఈ వెబ్ సైట్‌ను రూపొందించిందని చెప్పారు. జిల్లాలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులను గుర్తించి మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఒక ఉద్యోగి విజయగాథను వెబ్‌సైట్‌లో పెట్టడం జరుగుతుందన్నారు. స్ఫూర్తిదాయకమైన కథనాలు inspire-anakapalli.com లో పొందుపరిచామని తెలిపారు. ఈ వెబ్ సైట్‌ను అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి నిర్వహిస్తారని చెప్పారు.

టెన్త్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-చోడవరం : పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని భీమిలి డైట్ కాలేజీ లెక్చరర్ జె మాధవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి తడబాటు లేకుండా పరీక్షలు రాయాలన్నారు. కొంతమంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు భయంతో పరీక్ష కేంద్రాలకు అడుగు పెడతారని, ఎటువంటి భయం లేకుండా తమకు వచ్చిన జవాబులను ముందుగా రాయాలని, తర్వాత రాని వాటిని జ్ఞప్తికి తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైట్ కళాశాల లెక్చరర్ మాధవి

సెల్ఫ్ రూపొందించిన ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-సబ్బవరం విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి సెల్ఫ్ ఎవల్యూషన్ అండ్ లెర్నింగ్ ఫర్ ఫ్యూచర్ (సెల్ఫ్) అనే ఆన్‌లైన్ ప్రోగ్రామును రూపొందించిన మండలంలోని నంగినారపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎన్.సోమేశ్వరరావును జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి అభినందించారు. మంగళవారం కలెక్టర్ నంగినారపాడు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులను స్వీయ అభ్యాసం- స్వీయ మూల్యాంకనం వైపు ప్రోత్సహించే విధంగా సెల్ఫ్ ప్రోగ్రామును రూపొందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ఆన్‌లైన్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు క్లిష్టమైన అంశాల సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. దీనిని ఎప్పుడైనా, ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చని, ఎస్ఎస్‌సి పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల బోధనలో వేగంగా క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ప్రత్యేక సరళిని రూపొందించడం అందరికీ ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. వరుసగా అడిగే ప్రశ్నలకు ముందు జవాబు చెప్పిన తరువాతే తదుపరి ప్రశ్న వస్తుందని, చెప్పనట్లయితే దానిని గురించి వివరించే వీడియో వచ్చే విధంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. దీని మూలంగా విద్యార్థి క్లిష్టమైన అంశాలను నేర్చుకోవచ్చని, క్షుణ్ణంగా తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ టూల్‌ను ఉపయోగించడానికి ఎటువంటి "సాఫ్ట్ వేర్", "యాప్" డౌన్లోడ్ చేసుకోవలసిన అవసరం లేదని, పిడిఎఫ్ ద్వారా వినియోగించుకోవచ్చని చెప్పారు. పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో పర్యవేక్షణ చేయడానికి అనువైన "డాష్ బోర్డ్"ను కూడా రూపొందించారని తెలిపారు. ఇటువంటి సాఫ్ట్ వేర్‌ను తయారు చేసిన ఉపాధ్యాయులను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో మండల విద్యాధికారి ఎస్.అప్పలరాజు పాల్గొన్నారు.



సెల్ఫ్ ఆన్‌లైన్ ప్రోగ్రాంపై విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని కశింకోట, చెరకాం గ్రామాల్లో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ వి.ధర్మారావు, మండల సమాఖ్య ఏపిఎమ్ శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.అరుణ, సిబ్బంది కె.దేవి, డి.వి.లక్ష్మి, ద్వారపురెడ్డి రమణ పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవార్ల పండగలు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని చీపురుపల్లిలో రామచంద్రమ్మ అమ్మవారు పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి దంపతులు అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మాసవరపు అప్పలనాయుడు, టిడిపి నాయకులు వియ్యపు చిన్న, కూండ్రపు మధు, మాజీ ఎంపిటిసి సారిపల్లి జోగినాయుడు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని చిన్నప్పన్నపాలెం గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పైడితల్లమ్మ అమ్మవారి పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుండే భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించార. పండగ సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీప అలంకరణలు చేపట్టారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.


కశింకోట : మండలంలోని తేగాడ గ్రామంలో మంగళవారం ముత్యాలమ్మ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. సర్పంచ్ నీటిపల్లి ఈశ్వరమ్మ, వైసిపి నాయకులు నీటిపల్లి దివాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

ప్రజాశక్తి-సబ్బవరం : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 102వ జయంతి వేడుకలు మండలంలోని స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.మధుసూదనరావు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీయ్య ఎంతో పేదరికం, అణగారిన వర్గాల నుండి వచ్చినప్పటికీ తన స్వయం కృషి, పట్టుదలతో ఉన్నత పదవులు అలంకరించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా, కేంద్ర మంత్రి పని చేసి ఆ పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. సంజీవయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆఫ్ ఎమినేన్స్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ దయానంద మూర్తి, అకాడమిక్ డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజు అన్నారు. వాడ్రాపల్లి గ్రామంలోని సబ్ సెంటర్ వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు సబ్బం, సూపర్వైజర్ ఉమా మహేష్, స్థానిక ఏఎన్ఎం మంగ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

నేవీ నిర్వాసిత జెపిసి పెద్దలతో చర్చలు



ఆందోళన చేస్తున్న నేవీ నిర్వాసితులు

ప్రజాశక్తి- రాంబిల్లి

ఎన్ఎఓబి నిర్వాసితుల సమస్యలపై నేవీ నిర్వాసిత జెపిసి పెద్దలతో అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా జెపిసి నాయకులు మాట్లాడుతూ బోట్లకు రూ.4 లక్షల చొప్పున ఇవ్వాలని, ప్రతి రేషన్ కార్డుకు, నేటికీ 18 సంవత్సరాలు నిండిన మేజర్ కుమారులకు, రెండో విడత నోటిఫికేషన్ వచ్చే వరకు, నెలకు రూ.14,300 చొప్పున జీవన భృతి ఇవ్వాలని, శాశ్వత ఉపాధి కల్పించాలని, మిగిలిన 6 గ్రామాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై ఆర్‌డిఒ చిన్ని కృష్ణ, మత్స్యశాఖ జెడి మాట్లాడుతూ నెలకు రూ.13,000 చొప్పున ప్రతి రేషన్ కార్డుకు ఇవ్వడానికి అవకాశం ఉందని, మేజర్ కుమారుల కోసం ప్రభుత్వ అనుమతి ఇంకా తీసుకోవాలని, ఫిషింగ్ బోట్లకు ఒక్కో బోటుకు రెండున్నర లక్షలు రూపాయలు ఇవ్వడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇలాగైతే తమకు న్యాయం జరగదని నేవీ నిర్వాసిత పెద్దలు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేసి వెనుదిరిగారు. మరో వైపు మండలంలోని వాడనర్సాపురం వద్ద నేవీ మెయిన్ ముందు 8 గ్రామాల నిర్వాసితులు చేస్తున్న ఆందోళన 107వ రోజు కూడా కొనసాగింది. తమ సమస్యలను పరిష్కరించాలని నిర్వాసితులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

హోమియో వైద్యుల సంఘం

జాతీయ సంయుక్త కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ హోమియో వైద్యుల సంఘం జాతీయ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. విశాఖపట్నానికి చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ హోమియో వైద్య సేవలను జిల్లాలో పలు ప్రాంతాల్లో అందిస్తున్నారు. జాతీయ హోమియో వైద్య విజ్ఞాన సదస్సు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ ఆధ్వర్యంలో హర్యానాలో ఈ నెల 11, 12 తేదీల్లో జరిగింది. దేశ విదేశాలకు చెందిన 63 మంది ప్రముఖ హోమియో వైద్యులు హాజరై హోమియో పరిశోధనలు, అత్యున్నత హోమియో శాస్త్ర విధానాలను వివరించారు. అనంతరం 2023 -25 సంవత్సరాలకు గాను జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ ను జాతీయ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ మురళి, డాక్టర్ కౌముది పద్మమాల, డాక్టర్ నిత్య, డాక్టర్ సోనియా హేమనాని, డాక్టర్ ఎం రమణ రావు, డాక్టర్ వై రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారులను శిక్షించాలి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు తాతయ్యబాబు

ప్రజాశక్తి-వడ్డాది : వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారులను శిక్షించాలని టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు డిమాండ్ చేశారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనాసుర రక్త చరిత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సొంత చిన్నాన్న వివేక హత్య కేసును కూడా రాజకీయం చేసి జగన్ లబ్ధి పొందారంటే అతని నేరచరిత్ర ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. చంద్రబాబుపై దుష్ప్రచారం చేసిన వ్యక్తులకు సిబిఐ విచారణతో తాడేపల్లి గుట్టురట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో తెలుగు యువత అధ్యక్షులు సిరిగిరి శెట్టి శ్రీరామూర్తి మాజీ ఎంపిటిసి గొన్నాబత్తుల శ్రీనివాసరావు, ఎ.కనకం పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని మార్టూరు గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్థక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 52 పశువులకు గర్భ కోశ పరీక్షలు, పేడనమూనా పరీక్షలు నిర్వహించి నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. 200 జీవాలకు చీడ పారుడు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మూగజీవాల అత్యవసర చికిత్సలకు డాక్టర్ వైయస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేయాలన్నారు. డాక్టర్ జి భాను బాబు, ఏరియా పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్య, సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపిటిసి సభ్యులు చంద్రరావు, పాల్గొన్నారు.

బుద్ధ తీర్థానికి ఎంవిఆర్ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట గ్రామంలో ఈనెల 15న నిర్వహించే గౌతమ బుద్ధుని తీర్థ మహోత్సవం సందర్భంగా అన్న సమారాధనకు ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు నరసింగరావుపేట ఎంవిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో గ్రామస్తులు మంగళవారం ఎంవిఆర్‌ను సత్కరించారు.

నూకాంబిక ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని నరసింగబిల్లి గ్రామంలో నూకాంబికా ఆలయం నిర్మాణ పనులను ఆలయ కమిటీ చైర్మన్ కొన వెంకట సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం తాత్కాలికంగా మూడు లక్షల రూపాయలతో చేపడుతున్నామని, ఉగాది నాటికి పూర్తిగా ఆలయం పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కొన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం మార్కెట్‌లో విక్రయంపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-చోడవరం : ప్రభుత్వం సివిల్ సప్లై ద్వారా అందించే బియ్యం మార్కెట్‌లో విక్రయంపై దర్యాప్తు చేయాలని నట్టి కుమార్ అనే వ్యక్తి డిమాండ్ చేశారు. వెంకన్నపాలెం వద్ద ఉన్న వాసవి రైస్ మిల్లులో బియ్యాన్ని సేకరించి మరల మార్కెట్‌కి పంపిస్తున్నారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి, సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినట్టు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



మాట్లాడుతున్న డైట్ అధ్యాపకులు నాగేశ్వరరావు

ఉపాధ్యాయులు నైపుణ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : విద్యార్థులకు బోధించే పాఠాలు సులువుగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు నైపుణ్యం సాధించాలని భీమిలి డైట్ లెక్చరర్ నాగేశ్వరరావు, జిల్లా నోడల్ హెచ్ఎం గిరి తెలిపారు. మంగళవారం ఎ.కోడూరు, కె కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బోధనలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదివలసిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధు మూర్తి పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో కోటి 50 లక్షల రూపాయలతో పలు సామాజిక భవనాల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపిపి రెడ్డి జగన్మోహన్ తెలిపారు. మంగళవారం ఆయన సామాజిక భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక శ్రద్ధతో గొల్లపేట, దిగువ, ఎగువ యాతపేట, రెల్లిపేట, మెట్టజంగాలకు ఒక్కొక్క కమ్యూనిటీ హాలుకు రూ.8లక్షలు మంజూరు చేయగా, పద్మశాలి భవన్‌కు రూ.15 లక్షలు మంజూరు చేసినట్టు వెల్లడించారు. రూ.13 లక్షలతో బ్రహ్మంగారి గుడి వద్ద అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఉగాది నాటికి పనులు పూర్తవుతాయని ఎంపీపీ తెలిపారు.

అనారోగ్య సమస్యతో వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి- దేవరాపల్లి : కొన్నేళ్లుగా ఆరోగ్యంతో బాధపడుతున్న చిన్ని అచ్చయమ్మ (33) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వాకపల్లిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మృతురాలి తల్లి కొట్యాడ బంగారమ్మ, పోలీసులకు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని వాకపల్లి గ్రామానికి చెందిన కోట్యాడ బంగారమ్మ, కుమార్తె అచ్చయ్యమ్మను చోడవరం మండలం లక్కవరం గ్రామానికి చెందిన చిన్ని అప్పలనాయుడుకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు సంతానం. అచ్చయ్యమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. మానసిక పరిస్థితి సరిగ్గా లేదు. రెండు నెలల క్రితం భర్త ఇంటి వద్ద నుంచి తన అమ్మగారి ఇంటికి వాకపల్లి వచ్చి ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో మేడపై ఉన్న చింత చెట్టు కొమ్మకు ఉరివేసుకుంది. కొనఊపిరితో ఉన్న అచ్చయమ్మను 108 వాహనంలో కె.కోటపాడు తరలించగా అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం ఆమె మృతి చెందింది. తల్లి బంగారమ్మ ఫిర్యాదు మేరకు దేవరాపల్లి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు నిర్వహించారు.

సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని జి.భీమవరం గ్రామంలో ఎంపిడిఓ కొంకి అప్పారావు మంగళవారం రైతు భరోసా కేంద్రం, చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు, కార్యదర్శి చిన్నోడు, గ్రామ కన్వీనర్ హనుమంతు నానిబాబు ఉన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ నేపథ్యంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ పార్టీ నాయకుల ఫ్లెక్సీ బోర్డులను ప్రభుత్వ సిబ్బంది తొలగించారు. రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. ప్రతి గ్రామంలోనూ ఫ్లెక్సీ బోర్డు తొలగింపు, విగ్రహాలకు ముసుగులు వేయాలని గ్రామాల్లో సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు.



ఫ్లెక్సీలు తొలగిస్తున్న సిబ్బంది



పర్యటిస్తున్న జెసి

స్పందన వినతులు పరిష్కరించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

ప్రజాశక్తి -మాకవరపాలెం జిల్లాలో 143 గ్రామాల్లో సర్వే పూర్తయిందని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు.తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో భూ సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మ్యుటేషన్, స్పందన దరఖాస్తులు పెండింగ్ ఉండరాదన్నారు. ఐదు గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెండో విడతగా జిల్లా వ్యాప్తంగా 250 గ్రామాల్లో భూ సర్వే పనులు సాగు తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రసాదరావు, డిటి శంకర్రావు, ఆర్ఐ కృష్ణమూర్తి, మండల సర్వే శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలోని పెటు గోళ్ళపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం రైతులకు, మహిళ సంఘాల సభ్యులకు సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో నవధాన్యాలపై వివరించారు.' నవధాన్యాలు సాగు - నేలతల్లి బాగు ' అనే నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రామగోవింద్ పాల్గొన్నారు.



సహాయం చేస్తున్న నేతలు

బాధితురాలికి సహాయం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:తిమ్మాపురం శివారు కోనవానిపాలెం అగ్ని ప్రమాద బాధితురాలి జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మంగళవారం పరామర్శించారు. తిమ్మాపురం గ్రామ జనసైనికులు సేనాపతి బాబూరావు మాష్టారు ఇరవై ఐదు కేజీల రైస్, కిరాణా సామగ్రి అందించగా, శివదత్ ఐదు వేల రూపాయల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, అప్పికొండ లోవరాజు, ప్రసాదుల గణేష్, పప్పల శివ మత్తి కార్తీక్ బల్లంకి రాజు పాల్గొన్నారు.

19న ఎడ్ల బళ్ల పోటీలు

ప్రజాశక్తి-రోలుగుంట :మండలంలో కొండపాలెంలో ఈ నెల 19న జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు బంటు చిరంజీవి తెలిపారు. పోతురాజుబాబు పండుగ మహోత్సవం సందర్భంగా ఆ రోజు సాయంత్రం 3 గంటలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించి మరెన్ని వివరాలకు ఫోన్: 9640990978 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఏఐ దృష్టికి హెటిరో కాలుష్యం సమస్య

ప్రజాశక్తి -నక్కపల్లి :హెటిరో కాలుష్య వ్యర్థ జలాలు సముద్రంలో వదలడంతో మత్స్య సంపద నశించి తామంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని పొల్యూషన్ డిపార్ట్మెంట్ ఏఈ శ్రీనివాసరావు ఎదుట మత్స్యకారులు తమ ఆవేదన వెలిబుచ్చారు. హెటిరో రెండవ పైప్‌లైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన శాంతియుత మహా ధర్నా 439 వ రోజుకు చేరింది. మంగళవారం ధర్నా శిబిరాన్ని పొల్యూషన్ శాఖ ఏఈ శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను మత్స్యకారులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే పాతలైన్‌తో 80 శాతం మత్స్య సంపద నశించి పోయిందని, రెండవ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే తమ బతుకులు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పైప్ లైన్ కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా పైప్‌లైన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకూడదన్నారు. హెటిరో పరిశ్రమ కూడా తమకు ప్యాకేజీ అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా స్థానికులకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు.సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన డీ శాలినేషన్ వాటర్ ప్లాంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వాసిపిల్లి నూకరాజు, గోసల స్వామి, చేపల సోమేష్, మైలపల్లి జాను, మైలపల్లి బాబుజీ, కారే కోదండరావు, 10వ వార్డు మెంబర్ మహేష్ బాబు పాల్గొన్నారు.



ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఏఈ శ్రీనివాసరావు

మోదకొండమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు ఎప్పుడో

ప్రజాశక్తి-మాడుగుల: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం మాడుగుల మోదకొండమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు ఎప్పుడు ఏర్పాటు చేస్తారోనన్న విషయం పట్ల చర్చలు సాగుతున్నాయి. అమ్మవారి ఆలయ కమిటీ అనేక సంవత్సరాల కిందట ఏర్పాటు అయింది. కమిటీని మార్చాలని గత కొన్ని సంవత్సరాలుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాత కమిటీతో పాటు గ్రామంలోని ప్రతి వార్డు నుండి ఒకరు చొప్పున కమిటీలో స్థానం పొందేందుకు ప్రతి ఏడాది లాటరీ నిర్వహించాలని గతంలో కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ఐదేళ్ల కిందట వందలాది మంది దరఖాస్తులు చేయడంతో లాటరీ ద్వారా నూతన సభ్యులతో కమిటీ ఏర్పాటు అయింది. కాగా ప్రస్తుత కమిటీ కాలపరిమితి మూడేళ్లకు మించిపోయింది. కరోనా కారణం చూపి కొన్ని సంవత్సరాలుగా నూతన కమిటీ ఏర్పాటు కాలేదు. ఈ విషయంలో అనేకమంది తప్పు పడుతున్నా, ఆలయ కమిటీ స్పందించ లేదు. కరోనా సమయంలో రెండేళ్లుగా పండగ, తీర్థ మహోత్సవాలు కూడా నిర్వహించలేదని కారణం చెప్పి నూతన కమిటీ ఏర్పాటు వాయిదా వేస్తూ వస్తున్నారు. కరోనా ముందు ఒక ఏడాది కరోనా తర్వాత మరో ఏడాది పండుగ నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ నూతన కమిటీ ఏర్పాటు పై ప్రధాన కమిటీ స్పందించక పోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికల కోడ్ అమలు ఏదీ?

టిడిపి నేత జానకి శ్రీను

ప్రజాశక్తి-కోటవురట్ల: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతున్నా పట్టించుకోలేదని టిడిపి మండల నాయకులు జానకి శ్రీను ఆరోపించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, కోడ్ అమల్లోకి వచ్చి నాలుగు రోజులు దాటినా ఎన్నికల సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పలుచోట్ల వైసిపి నాయకుల ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయని, పౌరసరఫరాల గోదాము నుండి ఇంటింటికి రేషన్ బియ్యం వాహనంపై సిఎం జగన్మోహన్‌రెడ్డి ఫోటో దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.

విజయసాయి రెడ్డిని కలిసిన చెంగల

ప్రజాశక్తి పాయకరావుపేట:ఎంపీ విజయసాయి రెడ్డిని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ సిపి నేత చెంగల వెంకట్రావు విశాఖలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇటీవల కొంతకాలంగా మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు నియోజవర్గంలో విస్తృత పర్యటనలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో విజయసాయి రెడ్డిని కలవడంతో నియోజవర్గంలో చర్చనీయాసమైంది. పలువురు పెద్దలు ఆశీస్సులతో చెంగల పార్టీ టికెట్ కోసం ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

18న మహాశివరాత్రి ఉత్సవం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని వీడి గుమ్మల గ్రామంలో కాశీవిశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈ నెల 18 నుంచి నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 18న మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం చెట్టుభజన, చిటికెల భజన, హరిభజనలు, రాత్రి చాగంటి కోటేశ్వరరావు శిష్యుల ప్రవచనములు ఉంటాయన్నారు.19న ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం, అన్నసమారాధన, క్లాసికల్ డ్యాన్స్, 20న శివపార్వతుల కళ్యాణం, అన్నసమారాధన, ఉత్సవ మూర్తులు పల్లకి సేవ ఊరేగింపు ఉంటుందన్నారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి- కోటవురట్ల:మండలంలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన లోవరాజు మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం కింద మంగళవారం స్థానిక సర్పంచ్ వై.బెన్నమ్మ పది వేలు అందజేశారు. మిగతా సొమ్ము త్వరలో ఆమె ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, వైసిపి నాయకులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.



వైఎస్ఆర్ బీమా సొమ్మును ఇస్తున్న సర్పంచ్

అమర జవాన్లకు నివాళి

ప్రజాశక్తి -నక్కపల్లి :స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అమర జవానులకు అధికారులు మంగళవారం నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా సెక్టార్లో భారతీయ సైనికులను తీసుకు వెళ్తున్న వాహనాల కాన్వాయ్ పై ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 43 మంది సైనికులు దేశ రక్షణ కొరకు ప్రాణాలర్పించి అమరవీరులయ్యారని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ నీరజ ,డిటి అశోక్ కుమార్, ఈఓపిఆర్డి వెంకటనారాయణ, హౌసింగ్ ఏఈ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న అధికారులు

జగన్‌కు పరిపాలించే హక్కు లేదు

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్

ప్రజాశక్తి-మాడుగుల:ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పరిపాలించే హక్కు లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్ అన్నారు. మాడుగుల టిడిపి కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర బహిర్గతం పోస్టర్, కరపత్రికను మంగళ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వంత బాబాయిని హత్య చేయించడం దారుణమని, ఈ కేసులో సిబిఐ అవినాష్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు జారీ చేసిందని, సానుభూతి కోసం 70 ఏళ్ల వృద్ధుడిని కడతేర్చడం అన్యాయమన్నారు.హత్య జరిగిన రోజు రాత్రి అవినాష్ రెడ్డికి, భారతికి జరిగిన ఫోన్ కాల్స్ లిస్ట్ సీబీఐ సేకరించిందన్నారు. వివేకానంద రెడ్డి కుమార్తె ఫిర్యాదుతో కోర్టు కేసు తెలంగాణకు మార్చబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుమార్



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మాడుగుల:ప్రభుత్వం మొండి వైఖరిని వీడి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలో పెన్షన్ సౌకర్యం అందించాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొలిమేర చంద్రరావు డిమాండ్ చేశారు. ఎం.కోటపాడు పాఠశాలలో యూటీఎఫ్ మండల కొత్త కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ హాజారా, డి.వంశీ, గౌరవ అధ్యక్షులుగా ఎస్ జగ్గారావు, ఉపాధ్యక్షులుగా ఆర్.లావణ్య, ఎస్ శివ, కోశాధికారిగా ఏ.అప్పారావు, జిల్లా కౌన్సిలర్‌లుగా పి.చంద్రరావు, కె.రమేష్, కె.సత్తిబాబు, ఎస్.కొండలరావు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ, ప్రభుత్వం డిఎ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే, ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు అప్పగించరాదని కోరారు

యువకుడి హత్యపై కేసు నమోదు

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:కొరుప్రోలులో పాతకక్షల నేపథ్యంలో యువకుడిని హత్య చేసినట్లు మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు తెలిపారు. మంగళవారం ఉదయం అనకాపల్లి ఏఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు._అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, కొరుప్రోలు గ్రామానికి చెందిన దంటు సత్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన కుమారుడు ప్రవీణ్ కుమార్‌కు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో పాత కక్షలున్నాయన్నారు. సోమవారం రాత్రి పెదగుమ్ములూరు వైన్ షాపు వద్ద సదరు వ్యక్తి తన కుమారుడు ప్రవీణ్ కుమార్ పై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు ఫిర్యాదు చేశారన్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు సిఐ నారాయణరావు తెలిపారు.



సహాయం చేస్తున్న చెంగల

బాధితులకు చెంగల సాయం

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని పెదరామ భద్రపురంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులను మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత చెంగల వెంకట్రావు మంగళవారం పరామర్శించారు. ఈ మేరకు బాధితులకు 25 కేజీలు బియ్యం అందజేశారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గృహ నిర్మాణ స్కీము మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంపల సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు సుబ్బారావు, నూకరాజు, బాబూరావు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్‌కు ఏర్పాట్లు

జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : జిల్లాలో ఈ నెల 26వ తేదీ నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు, పరీక్షలు జరుగు రోజులలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఏపిఈపిడిసిఎల్ అధికారులకు, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు ఏర్పాటుచేయాలని వైద్యాధికారులకు, తాగునీటి సదుపాయం, శానిటేషన్‌పై జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాక్టికల్ పరీక్షలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు.

రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఉమారాణి మాట్లాడుతూ, ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీడియట్ జనరల్ కోర్సులు, ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 7వ తేదీ వరకు ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఈ నెల 15వ తేదీ ఉదయం 10 నుంచి 1:00 వరకు, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఈ నెల 17న ఉదయం 10 నుంచి 1:00 గంట వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 126 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ, జీవీఎంసీ, వైద్య, ఆర్టీసీ, ఏపీఈపిడిసిఎల్ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

స్టీల్‌ప్లాంట్ మిగులు భూములు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : స్టీల్‌ప్లాంట్ మిగులు భూములను నిర్వాసితులకు పంపిణీచేయాలని ఇంటి పని వారల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.బాలభాను డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 684వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఇంటి పని వారాల సంఘం మహిళలు కూర్చున్నారు. ఈ సందర్భంగా బాలభాను మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూములను సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఉందని, దీన్ని కేంద్ర ప్రభుత్వం అమ్ముతామంటే రాష్ట్రం అడ్డుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాలను కలుపుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్రం వద్దకు తీసుకెళ్లి స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మి, కె.దుర్గ, అప్పయ్యమ్మ, పాపయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రేమ్ కుమార్

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్

ప్రజాశక్తి-నక్కపల్లి:చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎలమంచిలి ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ సూచించారు. మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం కోడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన లిప్ అభ్యసనాభివృద్ధి శిక్షణా తరగతులను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల స్థాయిని అనుసరించి విద్యా బోధన చేయాలని, ప్రతి విద్యార్థికి ధారాళంగా చదవడం, రాయడం రావాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం ఎంఈఓ డివిడి ప్రసాద్‌తో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు.రిసోర్స్ పర్సన్‌లుగా వేమగిరి నూకరాజు, కోట్ని సత్తిబాబు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

ప్రజాశక్తి-మాడుగుల:విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి సూచించారు. మంగళవారం కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మత్తుకు బానిసగా మారి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని హితవు పలికారు. ఎక్సైజ్ ఎస్ఐ హనుమంతు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం, రవాణా తదితర నేరాలకు చట్టం ప్రకారం పలు శిక్షలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి 14500కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, అధ్యాపకులు రమణమూర్తి, షర్మిల, పైడిరాజు, బి.రాజాచ, ఎల్.సులోచన, నారాయణ, రామ కుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

డిఎస్‌పి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-నక్కపల్లి:జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డిఎస్‌పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పలు కేసులకు సంబంధించిన వివరాలను ఎస్ఐ శిరీషను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను మహిళా పోలీసుల సహకారంతో నియంత్రిస్తామన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు గస్తీ పెంచడంతో పాటు సీసీ కెమెరాలు, స్టాపర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనితో పాటు వాహన రికార్డుల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదులు పెంచాలని ఎస్ఐలకు ఆదేశించామన్నారు. మత్తు పదా ర్థాలకు వ్యతిరేకంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు .


మాట్లాడుతున్న డి ఎస్ పి ప్రవీణ్ కుమార్

తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి పాయకరావుపేట:గత సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కారం కానప్పుడు మళ్లీ అదే రీతిలో తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం ఎందుకని మండల అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో శ్రీ శక్తి భవనంలో మంగళవారం సాధారణ మండల సర్వసభ్య సమావేశం మండల ఎంపీపీ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు.గత సమావేశంలో సమస్యలు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించలేదని ఆవేదన చెందారు. ఆర్ అండ్ బి, విద్యుత్, హౌసింగ్ శాఖ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్ వివిధ శాఖల అధికారుల పనితీరుపై ధ్వజమెత్తి నిలదీశారు. అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలు గ్రామ సచివాలయాలకు రాలేదని తెలిపారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి గ్రామాల్లో బోర్లు మంజూరు చేస్తామని జెడ్పిటిసి లంక సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, దనిశెట్టి మాధవి, పల్లెల మణికంఠ స్వామి, ఈవోపీఆర్డీ సిహెచ్ చంద్రశేఖరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు


హాజరైన అధికారులు, నాయకులు

సహజ సిద్ధ ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్:మండలంలోని ధర్మసాగరం పంచాయతీలో పొలంబడి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఎ అనిత మాట్లాడుతూ, యూరియా, డిఎపి ఎరువులను వాడకుండా ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న జీవన ఎరువులను వాడితే చీడపీడలు దరి చేరవన్నారు. సొంతంగా తయారు చేసుకున్న ఎరువులను వాడితే మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. మాస్టర్ ట్రైనర్ కె.వరలక్ష్మి మాట్లాడుతూ,పంటలకు దిగుబడి వచ్చే విధంగా జీవన ఎరువులు జీవామృతాలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పిఎస్ నాగేశ్వరరావు, మహిళా రైతులు పాల్గొన్నారు.


పరుగు పెడుతున్న గుర్రం

ఉత్సాహంగా గుర్రాల పందేలు

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా గుర్రాల పందేలు ఉత్సాహంగా సాగాయి. ఆలయంలో ఉదయం నుండే భక్తులు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గుర్రపు పందాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ నాయుడు, బలిజి రమణ, బలిజి దేముడు, ఆర్ఎంపి నాయుడు పాల్గొన్నారు.

హైవే వాహనాన్ని ఢీ కొన్న బొలెరో

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని పిఎల్ పురం వ్యవసాయ మార్కెట్ వద్ద ఆగి ఉన్న హైవే వాహనాన్ని నక్కపల్లి నుంచి తుని వెళుతున్న బొలెరో వాహనం మంగళవారం ఢీ కొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలైనట్లు హైవే మొబైల్ పోలీసులు తెలిపారు. 108లో తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

తలుపులమ్మ తల్లి పండగ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని నర్సింగపల్లి గ్రామంలో తలుపులమ్మ తల్లి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ఆలయం వద్ద నుంచి ఘరగలు ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సంక్షేమం పేరుతో సంక్షోభం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత వైసిపికే దక్కుతుందని, అప్పులకుప్పగా మార్చారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. మంగళవారం పాడేరు మండలం గుత్తులపుట్టు, జి.ముంచింగిపుట్టు పంచాయతీల్లోని గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.